విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, నవంబరు 2025

చేతి వృత్తిదారులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అర్హులైన చేతి వృత్తిదారులందరికీ ఆదరణ పథకం కింద సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి.లింగమయ్యలు డిమాండ్ చేశారు. గురువారం బీసీ కార్పొరేషన్ ఆఫీసు ముందు చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నా నుద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి.లిం గమయ్యలు మాట్లాడుతూ ఆదరణ పథకం కింద అర్హులైన చేతివృత్తిదారులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని వారు ప్రభు త్వాన్ని డిమాండు చేశారు. కేంద్రంలో విశ్వకర్మ యోజన పథకం క్రింద, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఎన్నికల ముందు అధికారం లోకి వచ్చిన వెంటనే చేతి వృత్తి దారులకు, పేదలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడిచిందని నేటికీ అతి గతి లేదన్నారు. గత ప్రభుత్వం 56 కుల,వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండానే చేతి వృత్తి దారులను దారుణంగా మోసం చేసి ప్రజల చేతిలో ఘోరంగా ఓటమి చల్లి చూచిందన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇటీవల దాదాపు 60 కుల, వృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొ రేషన్ల ద్వారా రుణాలు ఇస్తామని అర్జీలు స్వీక రించి లబ్ధిదారులను కూడా ఎంపిక చేసి నేటికీ రుణాలు మంజూరు చేయక పోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సాధారణ పేద చేతి వృత్తి దారులకు అందు బాటులో లేవువన్నారు. తిరిగి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆదరణ-3 పథకం కింద సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని రాష్ట్రంలో 30 రకాల చేతి వృత్తి దారులు సబ్సిడీ రుణాల కోసం ఆశతో ఎదురుచూస్తున్నారని చేతి వృత్తి దారులకు నేడు మారిన సాంకే తిక, యంత్ర పరికరాలను, పనిముట్లను కొనుగోలు చేసేందుకు కనీసం రూ.5లక్షల నుండి రూ.10లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధితో చేతి వృత్తి దారులందరూ తమ సొంత కాళ్లపై నిలదొక్కుకొని జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా జిల్లా అధ్యక్షులు నాగప్ప, నగర అధ్యక్షు లు టిసి భూషణ, గొర్ల మేకల పెంపకదారుల సంఘం నాయకులు రాజు, రాము, విశ్వబ్ర హ్మ లక్ష్మీనారాయణ, నాయి బ్రాహ్మణ వృత్తిదా రుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు ,గీత పనివాళ్ల సంఘం జిల్లా కార్యదర్శి ఈడిగ రఘు మత్స్య కార్మిక సంఘం భాస్కర్, శ్రీనివాసులు ఆనంద్ రజక, వృత్తిదారుల సమాఖ్య పెద్ద బయన్న, పెయింటర్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు.. అభినందనీయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బెంగళూరు నగరంలో స్థిరపడ్డ కొండయ్య నాయుడు తనయుడి కుటుంబం మారుమూల ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శ్రీనివాస క్యాంపులో గురువారం కొండయ్య నాయుడు కుమారుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఆయన భార్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలడుగు కొండయ్య నాయుడు దశాబ్దాల కాలంగా ఇక్కడ వ్యవసాయం చేసి ఈప్రాంత ప్రజలతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారన్నారు. ఆయ న కుమారుడు శ్రీనివాసరావు, ఆయన భార్య బెంగళూరులో స్థిరపడి ప్రఖ్యాత వైద్యులుగా అక్కడ సేవలందిస్తున్నారన్నారు. వారి తండ్రి గుర్తుగా ఈ ప్రాంత ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలన్న మంచి సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారన్నారు. స్కానింగ్ తో పాటు, ఇతరాత్ర వైద్య పరీక్షలు కూడా ఇందులో ఏర్పాటు చేశారన్నారు. మాజీ అధ్యక్షులు సతీష్ వేమన ఈ కార్యక్రమంలో పాల్గొన్నడం చాలా ఆనందదాయకమని, నిర్వాహకులతో పాటు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కాలవ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బలరామి రెడ్డి, కొత్తపల్లి మల్లికార్జున, మహేంద్ర, మల్లిడు శ్రీనివాసులు,హనుమంత రెడ్డి, పయ్యావుల అనిల్, మల్లెన్న ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా క్యాన్సర్ పరీక్షలు

విశాలాంధ్ర-శెట్టూరు: మండలంలో ప్రతి ఇంటా కూడా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అఖిల అన్నారు. గురువారం మండల పరిధిలో బొచ్చుపల్లి గ్రామంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ పరీక్షలు నిర్వహించి పోస్టర్లను కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంట్లో 18 సంవత్సరాలు పైబడిన వారికి నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌తో పాటు బీపీ,షుగర్,టీబీ, కుష్టి పరీక్షలు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. మెడికల్ కళాశాల సిమ్స్ తిరుపతి, విశాఖపట్నంలో హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్ సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు నార్పల విద్యార్థులు

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని అక్టోబర్ 27జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో ఎస్‌జీఎఫ్ జిల్లా నార్పల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు హాకీ, నెట్‌బాల్ ఆటలలో మంచి ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 హాకీ వి.మనోజ్, అండర్ -19 నెట్‌బాల్ ఇ.చేతన్, అండర్ -14 నెట్‌బాల్ పి.మనోజ్ కుమార్ రెడ్డి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని స్కూల్ హెడ్ మాస్టర్ రవికుమార్ తెలిపాడు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ ఆంజనేయులు, పీఈటీ నసీమాబేగం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: వివిధ ఆరోగ్య కారణాల వల్ల కార్పొ రేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం సొంత డబ్బులతో ఖర్చు పెట్టిన వాటిని తిరిగి సీఎం వైద్య సహాయ నిధి క్రింద లబ్ధిదారులకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. పాల వెంకటాపురం, బ్రహ్మసముద్రం మండలానికి చెందిన మంజులాకు రూ.40569లు, నార్పల మండలమ బొందలవాడ గ్రామానికి చెందిన సూర్యనారాయణ రూ. 25178లను అందజేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆరోగ్యం బాలేక ఇబ్బంది పడుతున్న మాకు వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం చేసినటువంటి సీఎంకు మా కోసం కృషి చేసిన అంబికా లక్ష్మీనారాయణకి, స్థానిక ఎమ్మెల్యేలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్యం బాగా చూసుకోవాలని, త్వరగా కోలుకొని ఆరోగ్యవంతులుగా మారాలని ఈ సందర్భంగా లబ్ధిదారులకు భరోసా కల్పించారు.

ఖరీఫ్ డిజిటల్ పంట నమోదు పూర్తి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించిన సర్వే నెంబర్లు, సాగు చేసిన పంటలు బీడుభూముల వివరాల డిజిటల్ పంట నమోదు పూర్తి అయిందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పరిశీలన కోసం రైతు సేవా కేంద్రాల్లో సోషల్ ఆడిట్‌కు ఉంచామని,రైతులు తమ సర్వే నెంబర్లు, పంట వివరాలను సరిచూసుకుని, ఏవైనా తప్పులు ఉన్నట్లయితే మూడు రోజుల్లో సమాచారం ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా సూచించారు. తప్పులు తెలియజేసిన వెంటనే సరిదిద్దుతామని ఆయన తెలిపారు.

విద్యుత్ సమస్యలను పరిష్కారిస్తాం

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ అదాలత్ అని (విశ్రాంతి జడ్జి) చైర్మన్ శ్రీనివాస ఆంజనేయులు మూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ అదాలత్ కార్యక్రమం ఏఈ సత్యం ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస ఆంజనేయులు మూర్తి మాట్లాడుతూ.. సమస్యలపై ఫిర్యాదులు అందాయని రైతులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంలో జాప్యం, మీటర్ల బిల్డింగు, అలాగే స్ట్రక్ అయిన మీటర్లు తదితర వాటిపై వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదు లను స్వీకరించడం జరిగిందని ఈ సమస్యల్ని పరిష్కరించనున్నట్టు ఆయన తెలిపారు. ఆర్థిక సభ్యులు మధు కుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస్ బాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, కనేకల్లు ఏఈ శంకర్ నాయక్, పలువురు విద్యుత్ సిబ్బంది కంజుమర్లు తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్... గుంత

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం పరిధిలోని బెనికల్, సీతారాం నగర్ క్యాంపు మీదుగా బళ్లారికి వెళ్లే మెయిన్ ఆర్ అండ్ బి మార్గమధ్యలో బెనికల్ వంక దగ్గర తారు రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది.ఈరోడ్డు మార్గాన వందల మంది ద్విచక్ర వాహనదారులు, ఆటోలు,ఆర్టీసీ బస్సులు ప్రతిరోజు తిరుగుతుంటాయి.. చుట్టుపక్కల గ్రామాల నుండి వ్యవసాయ దారులు వ్యవసాయ పనుల కొరకు కూడా పగలు రాత్రి అనే బేధాలు లేకుండా ఈ మార్గాన ప్రయాణిస్తుంటారు. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు తొందరగా ఈ గుంత పూలికను మూసివేయాలనిచర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

రైతులకు అన్యాయం చేస్తే సహించం

విశాలాంధ్ర-తాడిపత్రి: పెన్నానదికి ఇరువైపులా పండ్ల తోటలు, పూల తోటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆంధ్రప్ర దేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో టి. రంగ య్య మాట్లాడుతూ పెన్నానదికి ఇరువైపులా దశాబ్దాలుగా అనేకమంది చిన్న, సన్నకార రైతులు పండ్ల తోటలు పూల తోటలు సాగు చేసుకుంటూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో ఉన్నపలంగా ఎటు వంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు చిన్న సన్నకారు రైతుల పూల తోటలను పండ్లతోటలను తొలగించే చర్యలు చేపట్టడం భాదకరం అని భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విటి. రామాంజనేయులు సీపీఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఏ.నారాయణరెడ్డి, చింతా పురుషోత్తం రైతు సంఘం నాయకులు భోగాతి రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియా పాత్రపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-గుంతకల్లు: జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో "రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు గుంత కల్లు ఎస్.కె.పి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య పర్యవేక్షణలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయి. కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్‌కెపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య,కళాశాల అధ్యాపకులు గోపి నాయక్, జమీల బేబి, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు జిఎం.రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వెంకట రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. రాజ్యాంగ విలువల పరిరక్షణలో మీడియా కీలకంగా వహిస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మీడియా నిష్పక్షపాత పాత్ర అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు సమాజంలోని వాస్తవాలను విశ్లేషించి, సత్యనిష్ఠతో రచనలు రాయాలని సూచించారు. విజేతలకు ఈ నెల 16వ తేదీన జరగనున్న జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవి శంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ,కళాశాల అధ్యాపకులు వనజమ్మ, అరుణ జ్యోతి,ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు విశాలాంధ్ర విలేఖరి గుడిసిచిన్న, హరి,రఘునాథ్ రెడ్డి, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల సమ్మేళాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శింగనమల: పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ కోరారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18,19, తేదీలలో కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగే పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని, మీడియా సమావేశంలో పేర్కొన్నారు. రెండురోజులు పాటు అదోనిలో పత్తి రైతుల రాష్టస్థాయి సమ్మేళనం రైతు సంఘం జాతీయ రాష్ట స్థాయి నాయకులు, రైతు మేదావులు వ్యవసాయ రంగ నిపుణులు హజరౌతున్నారు. కావున అనంతపురం జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో రైతులు,కౌలు సభ్యులు తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరారు. రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు చేనేత మధు, చికెన్ భాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు బయన్న, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, రవి రెడ్డి,నాగభయన్న,పెద్దిరాజు, భాషా,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణం యందు గురువారం మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా,చైర్ పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోదారుల గురించి వారు మాట్లాడుతూ వినియోగదారులు తమ యొక్క సమస్యలను లిఖితపూర్వంగా కూడా ఈ చిరునామాకు చైర్ పర్సన్ సిజిఆర్ఎఫ్ ఏపీఎస్పీడీసీఎల్ 19/13/65 శ్రీనివాసపురం విద్యుత్ నిలయం తిరుచానూరు రోడ్డు తిరుపతి అడ్రస్‌కు తెలపవచ్చుఅని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఆర్థిక సభ్యులు జి.మధు కుమార్, సాంకేతిక సభ్యులు ఏ.శ్రీనివాస్ బాబు, స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ విజయలక్ష్మి, టీడీపీ నాయకులు బాటా వెంకటేష్, జయప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, శ్రీధర్ నాయుడు, మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

జాయింట్‌ఎల్, పీ నెంబర్‌లను సరిచేసుకోవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : గతప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో జరిగిన జాయింట్ ఎల్పీఎమ్లు నమోదులో సవరణకు ప్రభుత్వం అవ కాశం కల్పించిందని తహసిల్దార్ మునివేలు సూచించారు. గురువారం మండలంలోని దేవగిరి, గొనేహాల్ గ్రామాలలో గ్రామసభ నిర్వహించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ గతంలో రూ.550 చెల్లించాల్సి వచ్చేదని ప్రస్తుతం 30వ తేదీ వరకు రూ. 50లతో దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అను మతి ఇచ్చిందన్నారు. మండలంలో 570వరకు జాయింట్ ఎల్పీఎమ్లు ఉన్నట్లు గుర్తించామ న్నారు. సర్వే డిటి, లక్ష్మీకాంత్ నాయక్, వీఆర్వో నా గరాజురావు గ్రా మసర్వేయర్ఎర్రి స్వామి, టీడీపీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టెట్ నుండీ మినహాయింపు ఇవ్వాలి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండీ మినహాయించాలని ఇదివరకే కాంపిటీషన్ ఎగ్జామ్ రాసి సెలెక్ట్ అయ్యి ఉన్నందున సాధ్యం కాదు కనుక టెట్ పూర్తిగా మినహాయించాలని, అవసరమైతే విద్యాహక్కు చట్టంలో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలనే చట్టం తేవాలని అందుకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని గురువారం పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో ఎస్‌టీయూ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. విధి విధానాలపై వినతిపత్రం సమర్పించారు. స్కూల్ అసిస్టెంట్స్,లాంగ్వేజెస్ పోస్టులను అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే విధంగా ప్రభుత్వంతో చర్చించాలని ఎస్‌టీయూ నాయకులు కోరారు. దీనిపైన ఎమ్మెల్సీ స్పందిస్తూ ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్.రమణారెడ్డి, ఎస్.రామాంజనేయులు,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు,జిల్లా నాయకులు శివయ్య చారి,కృష్ణమోహన్, చంద్రశేఖర్ స్వామి, కె.మల్లికార్జున,సుధాకర్, మురళీకృష్ణ, శ్రీరాములు, నరసింహులు,జి.మల్లికార్జున, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

యుపీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర-యాడికి: యాడికి యుపీఎస్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ గురువారం స్టేషన్‌లోని వివిధ విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, సిబ్బంది బ్యారెక్, లాక్‌అప్, రికార్డులు, ప్రాపర్టీ స్టోరేజ్ రూమ్, కేస్ డైరీ ఫైళ్లను జాగ్రత్తగా తనిఖీ చేసి, నిర్వహణపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా భావనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్టేషన్‌లో శుభ్రత, రికార్డుల పద్ధతిగా నిర్వహణ, ఆధునిక సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాల మెరుగుదలపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.కేసుల పెండెన్సీ తగ్గించడం ఎన్ఫోర్స్మెంట్‌ను పెంచడం, దొంగతనం కేసుల్లో రికవరీ సాధించేందుకు కృషి చేయాలని స్టేషన్ సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సమర్థంగా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, యాడికి సీఐ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధిలో భాగంగా గురువారం మణికంఠ గ్యాస్ అధినేత సుధాకర్ ఆలయ ఈవో విజయ రాజుకు మూడు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రసాదాల సముదాయాలు కోసం ఆయన విరాళం అందజేశారు.

జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - నార్పల : గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నామని రికార్డ్ అసిస్టెంట్, శాఖా గ్రంథాలయం ఏ.కావేరి తెలిపారు. స్థానిక విద్యాసంస్థలలో విద్యార్థి, విద్యార్థినీయులకు వివిధ పోటీలు నిర్వహించి వారోత్సవాల చివరి రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లు, పాంప్లెట్లు, స్థానిక విద్యాలయం నందు, మండల విద్యా శాఖా కార్యాలయంలో ఆవిష్కరించారు.

విశాలాంధ్ర-శెట్టూరు: ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రికను గురువారం స్థానిక గ్రంథాలయ కాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రజిని మాట్లాడుతూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది నవంబరు 14 నుంచి 20వ తేదీ వరకూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారోత్సవాల్లో భాగంగా ప్రారంభం రోజున మొదలుకుని బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహణ, మహిళలకు వివిధ కార్యక్రమాలలో పోటీ నిర్వహించడం సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయన్నారు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎంను కలిసిన మండల కన్వీనర్

విశాలాంధ్ర-కణేకల్లు: తాడేపల్లిలోని జగన్ నివాసంలో గురువారం మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డితోపాటు వైసీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. జగన్‌తో భేటి అయ్యారు. మండలంలో పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరు గురించి చర్చించారు. రాయదుర్గం నియోజకవర్గంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నేతృత్వంలో 'బాబూ ష్యూరిటీ... మోసం గ్యారంటీ', కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని కన్వీనర్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుండి విశేష స్పందన కూడా లభించిందని చెప్పడంతో జగన్ సంతోషం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ చురుకుగా పని చేయాలని జగన్ సూచించారు. వైసీపీ కోసం కష్టపడి పని చేసే వారికి అధికారంలో రాగానే గుర్తింపు ఇచ్చి అన్నీ విధాలుగా ఆదుకొంటామన్నారు.

పట్టణంలో ఆకస్మిక తనిఖీ : ఎస్పీ

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని పోలీస్ స్టేషన్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గురువారం స్థానిక గుంతకల్లు సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం, గుంతకల్లు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని యానువల్ ఇన్స్పెక్సన్‌లో భాగంగా తనిఖీలు జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. సబ్ డివిజన్, గుంతకల్లు సర్కిల్ పరిధిలో నమోదైన కేసులను డీఎస్పీ, సీఐని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులనులో నమోదైన కేసులు గ్రేవ్,నాన్ గ్రేవ్, ప్రాపర్టీ అఫెన్సెస్, రికవరీ శాతం, గ్రేవ్ యూ.ఐ, పి.టి, తదితర కేసులను ఎస్పీ క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ తరహా కేసుల్లో ఆయా పోలీసులు ఎలాంటి పురోగతి సాధించారో కింది స్థాయి సిబ్బందికి అధికారులకు డీఎస్పీ ఎలాంటి సూచనలు,సలహాలు ఇచ్చారో ఆరాతీశారు. ఈ తనిఖీలో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్,సి.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై రాఘవేంద్రప్పలు, సిబ్బంది పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు నీరు అందిస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాడిపత్రి: పుట్లూరు మండలంలోని ప్రతి చెరువుకు, చివరి ఆయకట్టు వరకు సాగు, త్రాగు నీరందించడమే తమ సంకల్పమని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. గురువారం పుట్లూరు మండలం లోని సుబ్బరాయ సాగర్ వద్ద తెలుగుదేశం నాయకు లు ఆధ్వర్యంలో చెరువులకు నీరు విడుదల చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణి హాజర య్యారు. మొదటగా ఎమ్మెల్యేకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పురోహితులు పూర్ణకుంభంచే స్వాగతం పలికారు. సుబ్బరాయ సాగర్ కు ప్రత్యేక పూజలు చేసి, సుబ్బరాయ సాగర్ నుండి పుట్లూరు, గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల, బొప్పాయిపల్లి చెరువులకు నీరు విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంద న్నారు. అందులో భాగంగానే పుట్లూరు మండలం లోని బొప్పేపల్లి చెరువుకు నీరు విడుదల అనేది 40 సంవత్సరాల నుండి రైతులు కన్న కలలను ఈరోజు నెరవేర్చమన్నారు. బొప్పేపల్లి చెరువుకు నీరు విడుదల చేయడం వల్ల ఆప్రాంతంలోని దాదాపు 16 గ్రామాలకు సాగు, త్రాగునీరు అందించడంతో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. ఈ నీటి విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఇరిగేషన్ సహకారంతో మంత్రి, అధికారుల సహకారంతో దాదాపు మూడు కోట్లు నిధులు కేటాయించి స్కిల్, జంగిల్ క్లీన్ చేయించి, కెనాల్ కాంక్రీట్, షట్టర్ల మరమ్మత్తులు చేసి నీరు విడుదల చేశామన్నారు. గతంలో ప్రాంతాలకతీతంగా రాజకీయం చేస్తూ, గ్రామాలలో కక్షలు ప్రేరేపించారన్నారు. పెనకచర్ల డ్యామ్ మరమ్మతుల కోసం ఐదు కోట్ల 25 లక్షల నిధులను మంజూరు చేయించామని త్వరలోనే యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు టిడిపి నాయకులు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తెలుగుదేశం నాయకులు చవ్వ కులశేఖర్ రెడ్డి, రామచంద్ర నాయుడు, ఓబులాపురం శ్రీనివాసుల నాయుడు, గరికపాటి సుదర్శన్ నాయుడు, జయచంద్ర రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, కులంధర్ రెడ్డి, గోవర్ధన్ రాజు, శివరామయ్య, ఎల్.కె. చెన్నారెడ్డి, డిసి చైర్మన్ ప్రమీలమ్మ, గూడూరు నాగిరెడ్డి, సురేంద్ర, శివారెడ్డి, తక్కల్లపల్లె గోపాల్ రెడ్డి, రంగప్ప, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ :: అనంతపురం విభాగము
Tender Notice No: 03/EE/RIC/ATP/2025-26 తేది: 13.11.2025
షార్ట్ టెండర్ ప్రకటన
అనంతపురం జిల్లా యందు 15.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 01 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేది 18.11.2025. టెండర్ స్వీకరణకు చివరి తేది 24.11.2025 మ.3.30 గంటల వరకు.
మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.
కార్య నిర్వాహక ఇంజనీర్

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, నవంబరు 2025

పేదల వైద్యానికి పెద్దపీట : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: పేదల వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో 41 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నేతలు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తే మాకు మంచిదేనని,మీరు చేసే తప్పుడు విధానాలను ప్రశ్నించవచ్చునని తెలిపారు. సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం హామీలు ఏమయ్యాయో వైసీపీ నాయకులను ప్రశ్నించారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మహిళగా ఉచితంగా బస్సులో ప్రయాణి ంచవచ్చుని అబద్ధాలు పదేపదే చెప్తే నిజాలు కావన్నారు. ప్రజలు విజ్ఞతగా ఆలోచించి 11 సీట్లకే వైసీపీకి పరిమితం చేశారని గుర్తు చేశారు. పేదల ఆరోగ్యం గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు. గతంలో మీరు ఎన్ని చెరువులకు నీళ్లు ఇచ్చారో తెలపగలరా నిలదీశారు. మీరు చేసిన ఆకృత్యాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదని, కరోనా సమయంలో ఉపాధ్యా యలను మద్యం షాపుల వద్ద క్యూలో నిలబెట్టిన దౌర్భాగ్యం వైసీపీ దన్నారు. నిద్రలో కూడా ప్రజలు మీ ఆకృత్యాలు గుర్తించుకుంటే ఉలిక్కిపడతారన్నారు. పీపీ కిట్లు అడిగినం దుకు వైద్యులను చంపేసిన చరిత్ర మీది కాదా అన్నారు. జగన్మోహన్ రెడ్డికి అధికార ద్వాస తప్ప ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గడిచిన 15 నెలల కాలంలో నియోజకవర్గంలో రూ. రెండు కోట్ల 24 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామన్నారు.

జోయాలుకాస్ సహకారంతో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు

- 1.20 కోట్ల సహకారం అందించిన జోయాలుకాస్
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే సింధూర రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కేంద్రంలో జోయా లుకాస్ వారి సహకారంతో 1.20 కోట్లుతో నిర్మించిన సత్యసాయి చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయడం సంతోషకరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి కవితమ్మ ఎమ్మెల్యే సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ శ్రీ సత్య సాయి చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోయాలూకాస్ ఎండి జాలి చాయ్ లూకాస్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అత్యంత సుందరమైన చిత్రావతి నది ఒడ్డున పిల్లలు, పెద్దలకు ఆహ్లాదాన్ని అందించే ఈ పార్క్ నిర్మించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్క్‌లో జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలం, వాటర్ ఫౌంటెన్ వసతులు ఉన్నాయన్నారు. బాబా వారి మీద భక్తితో, ప్రజలకు సేవ చేయాలనే మంచి ఆలోచనలతో అడిగిన వెంటనే పార్క్ నిర్మాణానికి ముందుకు వచ్చిన జోయా లూకాస్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పార్క్ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు. సీ యస్ ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులతో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతిని పురస్కరించుకుని జోయా లూకాస్ సంస్థ ఈ అద్భుతమైన పార్క్ నిర్మించడం సంతోషంగా ఉందని, దీనిని ముందుండి నడిపించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బాబా వారి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి, మంత్రుల కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం, మరియు సత్యసాయి ట్రస్టు పరస్పర సహకారంతో చరిత్రలో నిలిచిపోయే రీతిలో శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు . ఎమ్మెల్యే సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ మనిషి సంపన్నుడైన సరిపోదు, పక్కవాడికి మేలు చేయాలన్న ఆలోచన ఉంటే అలాంటి అందమైన అద్భుతాలు జరుగుతాయని, భగవాన్ శ్రీ సత్యసాయి ఆశీస్సులు జోయా లుకాస్ కుటుంబంపై ఎల్లవేళా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పాల్గొని బాబా వారి కృపకి పాత్రులు అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, బిజెపి నాయకుడు హరికృష్ణ, కౌన్సిలర్ వెంకటరమణమ్మ, లక్ష్మీనరసమ్మ, ఇరిగేషన్అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో మూడో స్థానం

విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్రస్థాయిలో నిర్వహి ంచిన సైన్స్ సెమినార్ పోటీలలో మూడవ స్థాన ంను ధర్మవరం పట్టణం లోని శాంతినగర్‌లో గల మున్సిపల్ ఉన్నత పాఠ శాలలో పదవ తరగతి విద్యార్థి శంకరప్ప గణేష్ కైవసం చేసుకున్నారని హెడ్మాస్టర్ ఉమాపతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్టు ద్వారా సైన్స్ టూర్‌కి వారం రోజులు గుజరాత్ సైన్స్ టూరుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 27వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు ఏడు రోజులు గుజరాత్కు వెళుతున్న సందర్భంగా హెడ్మాస్టర్‌తో పాటు సైన్స్ ఉపాధ్యాయిని రేఖ, ప్రదీప్ కుమార్, పాఠ శాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యా కమిటీ, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎరువుల దుకాణాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీసీ ఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, దుకాణం వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, ఎరువుల ధరలు, స్టాకు నిలువలు ప్రతిరోజు అప్డేట్ చేయాలని వారు ఆదేశిం చారు. ఎంఆర్పికి మించి విక్రయించకూడదని కూడా వారు హెచ్చరిం చారు. అలా విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఐఎఫ్ ఎంఎస్ నందు నమోదు చేయాలని తెలిపారు. నిబంధనలు పాటించని యెడల చట్టపర మైన చర్యలు తప్పక తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భవనాలను క్రమబద్ధీకరించుకొండి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన మేరకు ఆగస్టు 31 తేదిన 2025 లోపు అనాధికారికంగా, మంజూరైన ప్లాన్ రూల్స్‌కు విరుద్ధంగా నిర్మించబడిన భవనాలకు బిపిఎస్-2025 పథకము ద్వారా క్రమబద్ధీకరించుటకు అవకాశం కల్పించబడిందని ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రమబద్ధీకరించుటకు ఇదొక మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి తోడ్పడవల సినదిగా వారు తెలిపారు. బిపిఎస్ -2025 పథకం యొక్క సమాచారం కొరకు పట్టణంలోని వార్డు పరిధిలో గల సచివాలయంలో గాని పట్టణ ప్రణాళిక విభాగం.. మున్సిపల్ ఆఫీసులో గాని కార్యాలయ పనివేళల యందు సంప్రదించాలని వారు తెలిపారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే శాఖ గ్రంథాలయంలో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి రమేష్ నాయక్, తెలిపారు. 14వ తేదీ బాలల దినోత్సవం 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16వ తేదీ గ్రంథాలయ ప్రముఖులు గురించి ప్రసంగం, 17వ తేదీ కవి సమ్మేళన,18వ తేదీ విద్యార్థులకు చిత్రలేఖ వ్యాసరచన పోటీలు 19వ తేదీ మహిళా దినోత్సవం 20వ తేదీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండల కేంద్రంలోని గ్రంధాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాల అధికారి ఆర్. మల్లికార్జున కోరారు. వారోత్సవాల్లో భాగంగా 14న ప్రారంభంలో బాలల దినోత్సవం, 15పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమ కారులను స్మరించుట, 17న కవి సమ్మేళన రచయితల గురించి చర్చా వేదిక, 18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వకృతి క్రీడా పోటీలు, 19న మహిళలకు రంగవల్లిలు అల్లికలు ఇందిరా గాంధీ జయ ంతి, 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన యులవ్ రీడింగ్ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహిస్తాం.. విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన గ్రంథాలయ కార్యాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయా లని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల పోటీలను విద్యార్థులకు కూడా నిర్వహిస్తామని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా 14వ తేదీ బాలల దినోత్సవం, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖుల గురించి వ్యాసరచన, వాటి ప్రాము ఖ్యత, సమాజంలో వీటి యొక్క పాత్ర, 17వ తేదీ కవి సమ్మేళనం ,ప్రముఖ వ్యక్తుల చేత సెమినార్లు నిర్వహించుట, 18వ తేదీన చిత్రలే ఖనం, 19న ఉమెన్స్ డే, 20వ తేదీన వారోత్సవాల ముగింపు సంబరా లు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్,రాము,సరస్వతమ్మ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తనకల్లు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని మండల గ్రాంథాలయదికారి యస్.మస్తాన్ వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులను ప్రాధానం చేయడం, జాతీయ గ్రాంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించ బడునని పాఠశాల విధ్యార్థిని, విధ్యార్థులు, గ్రాంథాలయ పాఠకులు ,మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలన్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయిబాబా దేవాలయంలోని కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన రావడం జరిగిందని ఎల్ఎంఎస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అస్లాం, ప్రొప్రైటర్ ముక్తియార్, షిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్లో ఇంటర్మీడియట్ డిగ్రీ అర్హత కలిగిన వారు 65మంది దరఖాస్తు చేసుకోగా, ఇంట ర్వ్యూలో 54మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఎంఎస్ కంపెనీ నిరుద్యోగులకు చక్కటి అవకాశాన్ని కల్పిం చడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ ధర్మవరంలో సాయిబాబా సేవా సమితి వారి సహకా రంతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింద న్నారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు మహిళ లకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు. ఎంపికైన వారికి హాస్టల్ వసతితో పాటు రవాణా ఖర్చు కూడా కంపెనీ వారిచే ఇవ్వబడుతుందని తెలిపారు. అనంతరం షిరిడి సాయిబాబా సేవా సమితి వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య మాట్లాడుతూ సేవా సమితి తరపున ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని అందులో భాగం గా నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వాలన్న తపనతోనే ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని, ప్రతిరోజు భక్తాదుల కోరిక మేరకు వివిధ పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఒక చక్కటి అవకాశం లభించడం మాకెంతో సంతృ ప్తిని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి,సహకార దర్శి నాయు డు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్లు సూర్య ప్రకాష్, హేమంత్ కుమార్, ఎల్ఎంఎస్ కంపెనీ హ్యూమన్ రిసోర్స్ శామీర్, ఇమ్రాన్, 15మంది కంపెనీ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఏ.నరేష్ (45) అనే చేనేత కార్మికుడు గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గార్లదిన్నె మండలం మార్తాడుకు చెందిన ఏ.నరేష్ సొంత మగ్గం వేస్తూ జీవనం కొనసాగించేవాడని. నేసిన చీరలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో సొంత మగ్గాలను కూడా విక్రయించి కొద్దిగా అప్పులు తీర్చడం జరిగిందన్నారు. ఇంకను అప్పులు ఉండటంతో కూలిపో నేస్తూ కుటుం బాన్ని పోషించేవాడని తెలిపారు. తదుపరి నరేష్ చేసిన అప్పులు ఎలా తీర్చాలో అని ప్రతిరోజు మధన పడేవాడని తెలిపారు. క్షణికమైన ఆవేశంలో తీవ్రమని స్థానికి గురికావడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం జాతిలో నొప్పి రావడంతో నరేష్ ఇంట్లోనే అక్కడికక్కడే స్పృహ లేకుండా పడిపోవ డంతో గమనించిన భార్య భాగ్యమ్మ చుట్టుపక్కల వారి సహకారంతో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. తదుపరి మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించగా అక్కడ వైద్యుల సలహా మేరకు బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోవ డం జరిగిందని వారు తెలిపారు. మృతునికి భార్య భాగ్యముతో పాటు కుమారుడు పార్థ, కుమార్తె లిఖిత కలరు. కుటుంబంలోని పెద్ద కుటుంబం చనిపోవడంతో కుటుంబ సభ్యులు దుఃఖముతో మునిగిపోయారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, స్థానికులు, బంధుమిత్రులు తెలుపుతున్నారు.

సర్దార్ 150వ యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-కదిరి: భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ,జిల్లా యంత్రాంగం ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి. సంయుక్తగా నిర్వహించే మార్చ్‌ను విజయవంతం చేయాలని మై భారత్ ప్రోగ్రాం ఇన్చార్జి శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్ తెలిపారు. 15న ఉక్కు మనిషి సర్దార్ వల్ల బాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకుని ఎన్.టి.ఆర్ సర్కిల్, బస్ స్టాండ్,ఇందిరమ్మ విగ్రహం,కోర్ట్ రోడ్డు టవర్ క్లాక్ మీదుగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు.పాదయాత్ర జాతీయ ఐక్యతలో సర్దార్ పటేల్ పాత్రను గౌరవించేందుకు పౌరులను వికసిత,ఆత్మ నిర్భరభారత్ వైపు కాంక్షింప చేయడానికి ఉద్దేశించబడినదని, దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని ఉత్సాహభరిత యాత్రలు, కార్యక్రమాలు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని యువత,పౌరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్ పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో గురువారం మహర్షి రామాయణ సృష్టికర్త వాల్మీకి విగ్రహ ప్రతిష్టా పన ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో పాటు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు,అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తుల పాల్గొన్నారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా శ్రీ వాల్మీకి విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, మందలపల్లి రైతు సహకార సంఘం అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత వల్లే ఆరోగ్యం

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రత్యేక శిబిరం 3వ రోజున మంగాపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.జయప్ప ఆధ్వర్యంలో క్లీన్ డ్రైవ్ చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామ నీటి ట్యాంక్ చుట్టూ ఉన్న కలుపు మొక్కలను చెత్తాచెదారంను మరియు ట్యాంక్‌పై పేరుకుపోయి ఉన్నా చెత్తను తొలగించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలోని వీధుల గుండా దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ప్లకార్డుల చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం శుభ్రం చేసిన అంగన్వాడి సెంటర్ మరియు వాటర్ ట్యాంక్ ఆవరణలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామన్న చంద్రమోహన్ ఎన్ఎస్ఎస్పిఓ ప్రతాప్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడే టీడీపీ వివిధ విభాగాల అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుడిబండ: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి మంత్రి లోకేష్ బాబు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాలతో గుడిబండ మండలంలోని ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యా లయంలో కొత్తగా నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ కన్వీనర్లు గ్రామ, వార్డ్ కమిటీ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న టీడీపీ వివిధ విభాగాలలో పదవులకు ఎంపిక అయినవారు నేడు ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తప్పకుండా హాజరు అవ్వాలని గుడిబండ క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు టీడీపీ అనుబంధ సంఘాల ఎంపికైన అభ్యర్థులకు టీడీపీ శ్రేణులను కోరారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి

విశాలాంధ్ర- ఓడిసి రూరల్: ఇప్పటికే ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు కోరుతూ లేఖ రాసినట్లు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షు లు గౌస్ లాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సవరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) కట్టుబడి గౌస్ లాజమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ నాయక్, వెంకట చలమయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

మైనార్టీల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మైనార్టీల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని. మాజీ సర్పంచ్ దర్గా కమిటీ మేనేజర్ మాణిక్యం బాబా తెలిపారు. దర్గా కాంప్లెక్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు మొట్టమొదట కార్పొరేషన్ ఏర్పాటు చేసినది మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. మసీదుల్లో పనిచేసే హిమా ములకు రూ.10వేలు మౌజములకు రూ.5వేలు. వేతనాలను ముఖ్యమంత్రి మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హాజ్ యాత్రకు వెళ్లే మైనార్టీలకు లక్ష రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నది అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు. మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందిస్తున్నారు షాదీ ఖానాలు నిర్మించి వాటిని అభివృద్ధి పరిచారు. ఈ కార్యక్రమంలో సైకిల్ షాప్ బాబా,రిజ్వాన్, నబి,ఇమామ్,బషీర్,భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని మారుమూల గ్రామమైన భూపతివారిపల్లి, చంద్ర నాయక్ తాండ గ్రామాలలో నేడు లిరూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలోలి పేద ప్రజలకు, దివ్యాంగులకు మరియు వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ మాట్లాడుతూ ఇప్పటినుంచి చలికాలం ప్రారంభం అవ్వడంతో అలాగే అతి చలి తీవ్రత ప్రాంతాలు కాబట్టి పేద ప్రజలు చలితో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో తన వంతు సహాయంగా ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలియపరిచారు అలాగే ఏమైనా పేద ప్రజలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తమ వంతు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మీ అందరి సహకారంతో భవిష్యత్తులో పేద ప్రజలకు మరింత సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. దుప్పట్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రకాష్, వేణు, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త, గ్రామస్తులు పాల్గొన్నారు.

18న జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: దళిత గిరిజన మైనా ర్టీలపై జరుగుతున్న దాడులు నాపాలని, వెనకబడిన కులాలకు ఆత్మగౌరవం కల్పి ంచాలని జిల్లా సీపీఐ కార్యదర్శి వేమ య్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ త్వరితగతన జనగణలో కులగనన చేప ట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వెనకబ డిన కులాలకు సామాజిక న్యాయం ఆత్మగౌరవం కల్పించాలన్నారు. ఈ డిమాండ్లపైన ఈనెల 18న మండల కేంద్రాలలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ ఆందోళన కార్యక్రమాలను ప్రతి మండలంలో నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీలోకి చేరిక

విశాలాంధ్ర-పుట్టపర్తి: సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్‌ను ఏఐటీయూసీలోకి ఆహ్వానించినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్‌లు పేర్కొన్నారు. గురువారం అనంతపురం సీపీఐ కార్యాలయంలో ఎస్ వెంకటేష్‌కు కండువా కప్పి ఏఐటీయూసీలోకి ఆహ్వానించారు. సంద ర్భంగా ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై ఏఐటీ యూసీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితుడై చేరానన్నారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, ఏఐటీయూ సీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అంజనేయులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 15న శనివారం ఉదయం 9-00 గంటలకు పెనుకొండలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు, దాదాపు 10 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఈ మెగా జాబ్ మేళాలో 10బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 99666 82246, ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జయప్ప, హరికృష్ణ తెలిపారు.

యోగి వేమన రిజర్వాయర్ నుంచి నీటి విడుదల



విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తండా వద్ద నిర్మించిన శ్రీ యోగి వేమన రిజర్వా యర్ నుంచి కుడి కాలువకు గురువారం నీటిని విడుదల చేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు అంకన్న కుంట, కొడవాండ్లపల్లి చెరువులకు 60 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఈ నీటి ద్వారా పరిసర ప్రాంతాల భూగర్భ జలాలు మెరుగు పడటంతో పాటు పంటల సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందనే ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ చైర్మన్ గోడి జయప్రకాష్, వైస్ చైర్మన్ శివయ్య, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బాసినేని రమేష్ బాబు, టీడీపీ ముదిగుబ్బ క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, ప్రాజెక్ట్ చైర్మన్ జయప్రకాష్, వైస్ చైర్మన్ శివయ్య ఇరిగేషన్ జేఈ కృష్ణ కుమార్, టీడీపీ నాయకులు, స్థానిక ఆయకట్టు రైతులు పాల్గొన్నారు. నీటి విడుదల సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

అనారోగ్యంతో ఉన్న వృద్ధురాలికి ఆదరణ

విశాలాంధ్ర-అమడగూరు : అనారోగ్యంతో బాధపడుతున్న అనాథ వృద్ధురాలు కదిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు నెలలుగా బాధపడుతున్న కవిత అను వృద్ధురాలిని పట్టణంలోని కేఈకే ట్రస్ట్ గుర్తించి చరవాణి ద్వారా అమడగూరు మండలంలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతికి చరవాణి ద్వారా విషయాన్ని తెలుపగా ఆమె వెంటనే కదిరి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వెంటనే ఆమెకు చికిత్స చేయించి, పోలీసుల అనుమతితో ఆశ్రమానికి తరలించారు. వృద్ధురాలికి సముచితమైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అరుణ జ్యోతి తెలిపారు. ఇలాంటి మానవతా సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 14, నవంబరు 2025

స్థానిక సంస్థల్లో వంద శాతం విజయం సాధించాలి

విశాలాంధ్ర- పెనుకొండ: టీడీపీ మండల, గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం స్థానాల్లో పార్టీ మద్దతుదారులు విజయం సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. పెనుకొండలోని పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్ ,బూత్ , గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీల సభ్యులతో జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప తో కలసి ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పార్టీ కార్యాలయం వరకు నాయకులు కార్యకర్తలతో కలసి ర్యాలీగా వెళ్లారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు తాము అండగా ఉంటున్నామని , కొందరికి పదవులు వచ్చాయని, మరికొంద రికి రానున్న రోజుల్లో వస్తాయన్నా రు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగు తున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాల చేపడతామని చెప్పారు.నూతనంగా నియమింప బడ్డ కమిటీ సభ్యులు కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండి వారికి న్యాయం చేయాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నిలిచిన పార్టీ అని , మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిస్వార్థ నిబద్ధత ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు స్ఫూర్తిదాయక మార్గదర్శకాలు.ఈ విలువలే మన పార్టీ బలం. ప్రతి బూత్ స్థాయిలో మన పసుపు జెండా ఎగురవేయా లని .ఇంచార్జీలుగా నియమితులైన మీ అందరికి ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు ఇది ఒకగౌరవం,అని మీరు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బలం, ప్రజల విశ్వాసం,ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి, వారి సమస్యలు విని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని తెలి పారు.ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను సోషల్ మీడియా లో తిట్టుకొట్టాలని తెలియచేసిన మంత్రి సవితమ్మ, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ ,రాష్ట్ర స్థాయి డైరెక్టర్ లు ,నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు వివిధ హొదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెనుకొండ టీటీడీ కళ్యాణ మండప అభివృద్ధికి నిధులు చైర్మన్ బీ.ఆర్. నాయుడుకి కృతజ్ఞతలు.... పెనుకొండ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా టిటిడి చైర్మన్ బీ ఆర్. నాయుడు తీసుకున్న నిర్ణయాలకు మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు. పెనుకొండ పట్టణంలోని టిడిపి కళ్యాణ మండపం అభివృద్ధి పనుల కోసం టీటిడి బోర్డు ద్వారా 5 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఆమె వెల్లడించారు. అదేవిధంగా, పెనుకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 16 భజన మందిరాల నిర్మాణం కు కూడా మంజూరయ్యని మంత్రి సవితమ్మ తెలిపారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: వివిధ రకాల పంటల సాగుపై శాస్త్రవేత్తలు మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రైతులకు అవగాహన కల్పించారు. జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకము కింద కౌకుంట్ల గ్రామంలో గురువారం కృషి విజ్ఞాన కేంద్రము రెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, కృషి విజ్ఞాన కేంద్రము శాస్త్రవేత్తలు మల్లేశ్వరి , కిషోర్ రెడ్డి, పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వేరుశనగలో సాగు పద్ధతులు, యాంత్రికరణ పద్ధతుల వివిధ పంటల పైన సమగ్ర సస్యరక్షణ చీడపీడల యాజమాన్య పద్ధతులు వాటి నియంత్రణ గురించి అవగాహన కల్పించారు. ఈ సంవత్సరము వేరుశనగలో ఆశించిన దిగుబడులు సాధించడం జరిగినది. కావున వ్యవసాయాన్ని శాస్త్రీయ బద్ధంగా చేస్తే అనుకున్న ఫలితాలు సాధించవచ్చునని పప్పు సెనగల వచ్చే కుళ్ళు తెగులు నివారణకు గాను ముందస్తుగా ట్రైకోడెర్మా వేడితో లేనిపక్షంలో ఎవరు గోల్డ్ ఎక్స్ట్రా అనే ఒక మందును 100 మ్మెల్యే ఒక కింటా శనగలకు విత్తన శుద్ధి చేసుకున్న వలెనని సూచించారు. కందిలో వచ్చే పూతలో పురుగు నివారణకు గాను కొరజిన్ 60 ఎం.ఎల్ మందును వంద లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఏడిఏ సత్యనారాయణ మరియు ఏవో బి.రామకృష్ణుడు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయము వ్యవసాయ అధికారి రాకేష్ నాయక్ ఏ ఈ ఓ వెంకటనారాయణ మరియు ఎంపీ ఓ ఆంజనేయులు కౌకుంట్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు సమస్యల పరిష్కా రానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజా దర్బార్ నిర్వహించను న్నారు. ప్రజల నుంచి నేరుగా ఎమ్మెల్యే సమస్యలపై వినతులను స్వీకరిస్తారు.అన్ని విభాగాలకు సంబంధించిన సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుంది. ఫిర్యాదుదారులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని తీసుకుని రావాలని ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు సర్పంచులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరవుతారని ఎంపీడీవో మమతా దేవి తెలిపారు.

పట్టణంలో సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని పరిటాల రవీంద్ర సర్కిల్ వద్ద డ్రైనేజీ కాలువల జంక్షన్ వద్ద అనుసంధానం సరిగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, వాహన దారులు, షాపుల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ సమస్యను పరిష్కరిం చేందుకు బీసీ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి సవితమ్మ సూచనల మేరకు, రూ.4.50 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభించ బడినవి.ఈ సందర్భంగా ఈరోజు కాలువ పనులను పరిశీలించిన వారు టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, రమణమ్మ, నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, రఘు,రామలింగ ,షౌకత్, ఈశ్వరయ్య, షమీ, బిజెపి రామకృష్ణ, ప్రసాద్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర బృందానికి ట్రాఫిక్ నియంత్రణ

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండల పరిధిలోని కోడూరు క్రాస్ వద్ద గురు వారం భగవాన్ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల లో భాగంగా బెంగళూరు నుండి విచ్చేస్తున్న సైకిల్ యాత్ర బృందా నికి సత్యసాయి సేవా సమితి సేవా దళ్ కోఆర్డినేటర్ బ్రహ్మానంద రెడ్డి, పోలీసుల సహకా రంతో బెంగళూరు బృందావన కళా శాల విద్యార్థులు 150 మంది పుట్టపర్తి వరకు 160 కి.మీ సైకిళ్లు మీద పర్తియాత్ర పేరుతో ప్రయాణించి ఉదయం 9.గం.లకు కోడూరు క్రాస్ వద్ద చేరుకోగానే ట్రాఫిక్ నియంత్రణ చేసి, యాత్ర సజావుగా జరిగే ఎలా సహకరించారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఏసి

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక జిల్లా పరిషత్హైస్కూల్లో గురువారం జిల్లా ఎసి లాజర్ గారు పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ఇదే సందర్భం గా పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి ఉత్సహాన్ని నింపారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అర్బన్ ప్రజాదర్బార్

విశాలాంధ్ర-కదిరి: మున్సిపల్ పరిధిలోని 11,13,14,15,16,17,వార్డులుకు సంబందించిన సమస్యలపై తెలుసుకోవడానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజాదర్బార్ నిర్వహిస్తునట్లు వారు తెలిపారు. ప్రజా సమస్యల పై వచ్చే వారు అర్జీ రూపంలో వ్రాసుకొని వారి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్,అర్జీకి సంబంధించిన వివరాలు జత చేయాలని తెలిపారు.

కార్తీకదీపం మహెూత్సవానికి అందరూ ఆహ్వానితులే

విశాలాంధ్ర-తాడిమర్రి: మండల పరిధిలోని ఏకపాదం పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో ప్రతి సంవత్సరం జరిగే విధంగా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కార్తీకదీపం 14 10 25న శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు శుక్రవారం వేకుజామనే పూజ ప్రారంభించి శుక్రవారం రోజున రోజంతా అన్నదాన కార్యక్రమం నిర్వహించి భజన బృందాలకు భజన పాటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని సామి పల్లి గ్రామానికి చెందిన కురుబ శ్రీనివాసులు జీవితంపై విరక్తి చెంది గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్ట్ మార్టం తరలించారు.

ఎన్.తిమ్మాపురంలో స్వామిత్వ కార్యక్రమం

విశాలాంధ్ర - విడపనకల్లు : ఎన్.తిమ్మాపురం గ్రామం నందు స్వామిత్వ గ్రామ సభలు కార్యక్రమం ఊపందుకుంది. లక్షల ఆస్తులకు ప్రాపర్టీ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసింది. గ్రామ కంఠాల్లో ఇళ్లు, స్థలాలకు అర్హులైన యజమానులకు ప్రాపర్టీ కార్డుల జారీకి ముందు అభ్యంతరాల స్వీకరణ చేయనుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్ర మాన్ని చేపడుతున్నాయి. స్వామిత్వ పథకంలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా ప్రాపర్టీ టైటిల్స్ ఇవ్వాలని కేంద్రంలోని పంచా యతీరాజ్ అధికారులు తెలిపారు. స్వామిత్వ ప్రత్యేక గ్రామసభలో ప్రాపర్టీ పార్సిల్ మ్యాప్స్(పీపీయం)లను లబ్దిదారులకు అందజేయడం జరిగింది. సర్వే చేసిన తర్వాత ఏవైనా ఇబ్బందులు లేదా పొరబాట్లు ఉంటే ఒక వారం రోజుల లోగా సరిదిద్దుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ ఏ సత్యబాబు, ఎం.భాస్కర్ బాబు పరిపాలనాధికారి, గడేకల్లు పంచాయతీ కార్యదర్శి జి.సోమయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమమును నిర్వహించినారు.

కేతిరెడ్డి.. తస్మాత్ జాగ్రత్త..!

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇతరులపై మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ చేయలేని అభివృద్ధిని ఎన్డీఏ ప్రభుత్వం 16 నెలల్లో చేసి చూపిచ్చిందని తెలిపారు. జాగిలాలు అని ఎద్దేవా చేసిన కేతిరెడ్డికి అవును మేము జాగిలాలమే కానీ విశ్వాసంతో ఉన్న వాళ్ళము అని తీవ్రంగా స్పందించారు. నడి బజారులో ప్రజలతో కొట్టిస్తానని కేతిరెడ్డిపై హరీష్ బాబు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 3.0 అంటున్నావు జీరోగా మిగిలిపోతావ్ అని విమర్శించారు. ప్రజల జోలికొచ్చిన వారిపై కన్నిఎత్తు చూసినట్టు ఆధారాల దొరికితే ప్రజలతోనే కొట్టిస్తాను జాగ్రత్త అంటూ హెచ్చరించారు. 29.30 కోట్లతో అమృత్ పథకం కింద పట్టణ నీటి సరఫరా మెరుగుదల పనులు, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పలు ప్రాజెక్టులు చేపట్టిన ఘనత మంత్రి సత్య కుమార్ దేనని వారు స్పష్టం చేశారు. సంస్కృతి సేవా సమితి ద్వారా 10 లక్షలతో పోతుకుంట బీసీ కాలనీలో వాటర్ ప్లాంట్ 35 లక్షలు ఖర్చుచేసి లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా 20 మంది యువతకు శిక్షణ ఇవ్వడం జాబ్ మేళా ద్వారా 200400 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, మరో 12 మంది యువతులకు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ అలాగే 75 మంది వృద్ధులకు ఉచిత మోకాలు ఆపరేషన్ చేయించడం లాంటివి అభివృద్ధి కాదా అని వారు కేతిరెడ్డి ప్రశ్నించారు. అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన కేతిరెడ్డి బిజెపి కార్యకర్తలను జాగిలాలు అంటున్నావ్ కానీ ఆ జాగిలాలే ఈ దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వారు అని వారు ఘాటుగా స్పందించారు. కేతిరెడ్డి చేసిన 3.0కు స్పందన ఇస్తూ త్రీ అంటే కూటమి కానీ జీరో అంటే మీరే మళ్ళీ కూడా జీరో గానే మిగిలిపోతారు అని ఎద్దేవా చేశారు. బీసీలపై విమర్శలు చేసిన వారు ఎప్పుడు రాజకీయంగా బాగుపడిన దాఖలాలు లేవని తెలిపారు. ఇక మెడికల్ కాలేజీల నిధుల విషయంలో రూ.700 కోట్లు దోచుకున్నారని చెప్పడం పూర్తిగా అవాస్తవమని తెలిపారు. ఇప్పటికైనా మాట్లాడేటప్పుడు హుం దాగా ముందు వెనుక ఆలోచించి మాట్లాడడం నేర్చుకోవాలని వారు హితవు పలికారు.

టీవీ సీరియల్, సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి

విశాలాంధ్ర-బొమ్మనహల్: చదువుకునే వయ సులో టీవీ సీరియల్, సెల్ఫోన్ లాంటి వ్యాపకాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. చదువుపై పూర్తి దృష్టి పెట్టినప్పుడే జీవితములో అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని ఆయన వివరించారు. బొమ్మనహల్ మండలం ఉద్దేహల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆయన సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో రాజకీయ వాసన ఎక్కడ లేకుండా చేశారన్నారు. విద్యార్థుల యూనిఫామ్, మధ్యాహ్న భోజనం నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బలమైన పునాదులు పడాలన్న గొప్ప సంకల్పంతో ఇలాంటి అనేక చర్యలు చేపట్టారన్నారు. పేద పిల్లలు ఉన్నతంగా రాణించాలన్నదే ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రుల ఏకైక సంకల్పమన్నారు. విద్యార్థులు ఇతరత్రా విషయాలపై కాకుండా కష్టపడి చదువుకోవాలని, అప్పుడే లక్ష్య సిద్ధి సాధ్యమని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేనప్పటికీ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరిన విధంగా పాఠశాల మైదానం లెవలింగ్, ప్రహరీ గోడ నిర్మాణం, ఇతరత్రా అవసరమైన పనులు తప్పక చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయుడు ఆదిశేషయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ నారప్ప, టిడిపి నాయకులు ముల్లంగి నారాయణస్వామి, రాము,ఉద్యహల్ నాగరాజు, మల్లేదు శ్రీనివాసులు, నవీన్, సంగప్ప, సల్లాపురం బాబు, సైకిల్ షాప్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో సెంట్రల్ హైస్కూల్లో (1985-86) విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక బెంగళూరులోని వెన్యూ రెస్టారెంట్లో ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థి పార్థసారథి కూతురు పెళ్లి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి పాత జ్ఞాపకాలను యోగక్షమలను కుటుంబాల పరిస్థితులను, అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. 39 సంవత్సరాల తర్వాత పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

15న ఉరవకొండ పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 15వ తేదీన శనివారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సాధారణ సమా వేశం సర్పంచ్ మినుగా లలిత అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని గురువారం గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. సమావేశానికి వార్డు సభ్యులు తప్పక హాజరు కావాలన్నారు.

17న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ క్లినిక్లో ఈ నెల 17 వ తేదీ సోమవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని నిర్వాహకుడు దేవి మెడికల్ స్టోర్ యజమాని రమేష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సంతమార్కెట్ వెళ్ళే దారి, చర్చ్ ఎదురుగా, బాలాజీ క్లినిక్ లో డా. హరి బాబు నాయక్, డా. తరుణ్ నాయక్, టీ. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించు శిబిరంలో బీపీ, షుగర్, హీమోగ్లోబిన్, బ్లడ్ గ్రూప్, బరువు, పల్స్ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తారని,అవసర మైన వారికి మందులు కూడా ఉచితంగా ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఈ 7337217664, 9398572720 సంప్రదించాలని రమేష్ తెలిపారు.

పారితోషకం జీవో విడుదలపై కురుబలు హర్షం

విశాలాంధ్ర-బొమ్మనహల్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కురుబల ఆరాధ్య దైవమైన బీర లింగేశ్వర గుడి కట్ల పూజారులకు, గురవయ్య లకు పారీ తోషకము , దీప నైవేద్యం, నిత్యం పూజ కోసం పూజారులకు జీతాలు కింద పారీ తోషకం హామీకి సంబంధించిన జీవో విడుదల చేయడంతో మండల కురుబ సంఘం అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మండల కురుబ సంఘం నాయకులు హర్షం వ్యక్తం పరిచారు. గురువారం మండలంలోని దేవగిరి క్రాస్ వద్ద వారు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ్ దుర్గం కనకదాసు జయంతిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కురుబలకు వరాల జల్లులు లో భాగంగా గుడి కట్ల పూజారులకు, గురవయ్య లకు జీతాలు ఇస్తామని తెలిపారు అన్నారు. కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా, ఎదిగేందుకు కూటిమి ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని కురుబలకు భరోసా కల్పించిందని, ఈ కూటిమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు ఎంఆర్పి మల్లన్న, లేపాక్షి, రేవన్న, మల్లికార్జున, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర - ధర్మవరం : మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టి నియంత్రణ కార్యక్రమములో భాగంగా డాక్టర్ పుష్పలత,డాక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి పై అవగాహనా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని. ప్రతి ఆశా కార్యకర్త, మేల్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి, ఇంటి అందు గల అందరికీ కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించవలెనని వారు తెలిపారు. ఎవరికైనా శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నచో వారిని మెడికల్ ఆఫీసర్ కి రెఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రతి ఆశా కార్యకర్త మేలు వాలంటీర్లు తమకు కేటాయించిన గృహములలో తప్పక, విధిగా సర్వే నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తుంబి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మేల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పలువురు వైసీపీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని పలువురు వైసీపీ నాయకులను మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వయంగా వారి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించడం జరిగింది. ఇందులో భాగంగా సంజయ్ నగర్ కు చెందిన అల్లాడి నాగభూషణం (బుగ్గ) ఇటీవల అనారోగ్యంతో బాధపడు తున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా పదవ వార్డ్ లింగిసెట్టిపాళ్యం వీధికి చెందిన మాజీ వైస్ చైర్మన్ మాస్పల్లి సాయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. తదుపరి 23వ వార్డు ఇన్చార్జ్ యాదవీరికి చెందిన ఎస్పీ బాషా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆ ముగ్గురికి ధైర్యాన్ని నింపి, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయుటలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయుటలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి..2 సుబ్బదాసు పదిర మందిరం పిఆర్టి సర్కిల్ నిర్వాహకులు తెలిపారు. ఈ సర్దార్ గంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 210 మందికి రోగులకు ప్రభుత్వా సుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పాలు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ నాటి ఈ సేవా కార్యక్రమంలో దాతగా ధర్మవరం మున్సిపాలిటీ వాటర్ వర్క్స్ లోని డ్రైవర్ రామాంజనేయులు నిర్వహించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతల సహాయ సహకారములతో ముందుకు వస్తున్నామని తెలిపారు. పుట్టపర్తి బాబా ఆదేశాల ప్రకారం ఇటువంటి సేవలు నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తీపేంద్ర నాయక్ మాట్లాడు తూ శ్రీ సత్య సాయి సేవ సమితి -2 నిర్వాహకులు చేస్తున్న ఇటువంటి సేవలు ఎంతో మందికి స్ఫూర్తిని ఇస్తూ మానవతా విలువలు పెంపొంది స్తారని తెలిపారు. ప్రతి మనిషి సేవా గుణాన్ని అలవర్చుకున్నప్పుడే మంచి గుర్తిస్తుందని తెలిపారు. సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలో ఫర్టిలైజర్ షాపులుపై విస్తృత తనిఖీ

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంటకల్ పట్టణ వ్యవసాయ అధికారిని డి.లీనా వసుంధర ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురువారం వ్యవసాయ అధికారి లీనా వసుంధర మాట్లా డుతూ పట్టణంలోని ఫెర్టిలైజ్ దుకాణములను ఫెర్టిలైజర్ ,పేస్టిసైడ్ దుకాణం లను తనిఖీ చేయడం జరిగిందినీ అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని అన్నదాత ఫెర్టిలైజర్ షాపులో తనిఖీలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్ లోకనాథ్ పాల్గొన్నారు.

మాజీ సీఎంని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర.-డి.హీరేహాళ్: మండలం మండలంలోని హొసగుడ్డ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తిమ్మప్ప గురువారం తాడేపల్లి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు రాయదుర్గం రాజకీయ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.